

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

మార్కెట్లో మంటలు




సంపుటి : 14 సంచిక : 133 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 13-05-2026 పేజీలు :12 వెల :03/-


## కొందామా-వద్దా



**తెలంగాణలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ బంగారంపై చేసిన ప్రకటన బులియన్ మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితికి దారితీసింది. ఏడాదిపాటు బంగారం కొనుగోళ్లు ఆపాలని ప్రధాని పిలుపు.**

ఉభయ పశ్చిమలో దాదాపు 800 వరకు జ్యూయలరీ షాపులు ఉన్నాయి. సీజన్‌లో రోజుకు రూ.40 నుంచి రూ.50 కోట్లు వ్యాపారం జరుగుతుంది. ప్రస్తుతం సగానికి పడిపోయింది. బులియన్ వ్యాపారుల మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ధర భారీగా పతనమైంది. యుద్ధ ప్రభావంతో దాదాపు గ్రాముకు రూ.6 వేలు వరకు తగ్గింది. ప్రస్తుతం అమ్మకాలు తగ్గినా మరో రెండు మూడు రోజుల్లో ఊపందుకుంటాయని వ్యాపారుల చెబుతున్నారు. రాష్ట్రంలో బులియన్ మార్కెట్‌కు పశ్చిమ పెట్టింది పేరు. అత్యధికంగా దుకాణాలు నరసాపురంలో ఉన్నాయి. ఇక్కడ దాదాపు 150 షాపులు ఉన్నాయి. సీజన్‌లో రోజుకు రూ.10 నుంచి రూ.20 కోట్లు వ్యాపారం ఒక్క నరసాపురంలోనే జరుగుతుంది. తరువాత భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, జంగా రెడ్డిగూడెంలలో జ్యూవెలరీ షాపులు ఉన్నాయి.

## మరో హామీ అమలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ ఏలూరు జిల్లాలోని పెదపాడు పాఠశాలకు కొత్త భవనం నిర్మించారు. 'అడవితల్లి బాట' కార్యక్రమ ప్రారంభోత్సవ సమయంలో ఆయన ఇచ్చిన మాట మేరకు పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయించారు.రూ.17.50 లక్షలతో కొత్త భవనం..ఏలూరు జిల్లా పెదపాడు పాఠశాలకు సుమారు రూ.17.50 లక్షల వ్యయంతో కొత్త భవనం నిర్మించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## పేదోడికి చేదోడుగా చంద్రబాబు

**●ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం.**

**●తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**





ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం ఆదోని నియోజవర్గానికి 17 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.మన ఆదోని నియోజకవర్గ ప్రజల కష్టకాలంలో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాహిత పాలనలో భాగంగా, ఈరోజు ఆదోని నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఉమాపతి నాయుడు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది.పేద ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజలు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఆదోని నియోజవర్గంలో ఈరోజు వచ్చిన 17 మందికి సభ్యులు కాను డబ్బులు 3,99,447/- రూపాయలు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలాజీ, మా భాష, నారాయణపురం శేఖర్, ఇంద్రనగర్ వలి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో మహాభివృద్ధి



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరచడంపై జీవీఎంసీ దృష్టిసారించింది. రూ.648.21 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్టుతోపాటు రూ.725 కోట్లతో నిరంతర నీటి సరఫరా ప్రాజెక్టును కేటాయించింది.యూజీడీ ప్రాజెక్టుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తికాగా, నిరంతర నీటిసరఫరా ప్రాజెక్టుకు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు.

## టీడీపీ బలోపేతానికి కృషి

**- జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. స్థానిక కాఫీ హౌస్‌లో టీడీపీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.**



క్షేత్రస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలన్నారు. క్లస్టర్, బూత్ ఇన్‌చార్జులు గ్రామ స్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం కావాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను పార్టీ పెద్దలు లేదా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటేలా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టీడీపీ సత్తా చాటేలా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అధిక సంఖ్యలో పంచాయతీలను కైవసం చేసుకునేలా ఇప్పటి నుంచే నేతలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరావు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టూరిజం డైరెక్టర్ కేవీ రమేశ్‌నాయుడు, టీడీపీ సీనియర్ నేతలు సోమెలి చిట్టిబాబు, రేగం కొండబాబు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ నేతలు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

## నాణ్యతకు తూట్లు



మండలంలోని చోడవరం- గవరవరం రహదారిని రెండున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి కనీసం నెల రోజులు కాకముందు నాణ్యతాలో పాటు బయట పడుతున్నాయి. కొన్నిచోట్ల అంచులు జారి పోతుండగా, మరికొన్నిచోట్ల చిన్నపాటి గోతులు ఏర్పడుతున్నాయి.చాలా ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ రోడ్డు అభివృద్ధికి రూ.2.5 కోట్లు మంజూరు చేసింది.టెండర్ ద్వారా పని దక్కించుకున్న కాంట్రాక్టర్.. సుమారు నెల రోజుల క్రితం పూర్తిచేశారు.

## జాతీయస్థాయికి సీఎం పంచాయతీ

సౌరశక్తి, పర్యావరణ పరిరక్షణలో సీఎం చంద్రబాబు సొంత పంచాయతీ అయిన చంద్రగిరి మండలంలోని కందులవారిపల్లెను జాతీయ స్థాయి అవార్డు వరించింది. ఏటా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఇచ్చే నేషనల్ పంచాయతీ అవార్డు కింద నిర్వహించిన క్లైమేట్ యాక్షన్ స్పెషల్ కేటగిరీ కింద కందులవారిపల్లె పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డు కింద పంచాయతీకి రూ.కోటి నజరానాను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్‌లో ఢిల్లీ వేదికగా జరగనున్న కార్యక్రమంలో ప్రధానమంత్రి నుంచి కలెక్టర్ వెంకటేశ్వర్ ఈ అవార్డును అందుకోనున్నారు.కాగా కందులవారిపల్లె అవార్డుకు ఎంపిక కావడం పట్ల సీఎం చంద్రబాబు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు కారకులైన అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.కందులవారిపల్లెలో మొత్తం 1,583 జనాభా. 512 కుటుంబాలు ఉన్నాయి. వ్యవసాయం వీరి జీవనాధారం.




మహిళా సాధికారతకు 40 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఉపాధి పథకం ద్వారా వందలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తోంది. సీఎం ప్రత్యేక చొరవతో కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో డీపీవో సుశీలాదేవి బృందం నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పునరుత్పాదక శక్తి వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాల్లో గ్రామస్తులను భాగస్వామ్యం చేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి డ్రిప్, స్ప్రింక్లర్ల సాగు పద్ధతులను అవలంబించడం, వర్షపునీటిని సంరక్షణకు రీచార్జ్ కిట్లను ఏర్పాటు చేశారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 473 ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయించారు. ప్రభుత్వం దాదాపు రూ.5.67కోట్ల నిధులను మంజూరు చేసింది. గ్రామంలో నెలకు సుమారు 1.13లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.



## ఊరంతా జాతర

ఊరంతా జాతర చేసుకుంది. అమ్మలగన్న అమ్మకు పొంగళ్లు పెట్టుకుని ప్రణమిల్లింది. అంబళ్లు పోసి తాపం తీర్చింది. కోర్కెలు తీర్చే కొంగు బంగారాన్ని కళ్లకద్దుకుని భక్తి పారవశ్యంతో చిందేసింది.తిరుపతిలో మంగళవారం గంగజాతరను ఘనంగా జరుపుకున్నారు. చాటింపు అనంతరం వివిధ వేషాలలో మునిగితేలిన గంగమ్మకు సోమవారం అర్ధరాత్రి తర్వాత విశిష్ట అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సర్వాలంకారశోభితమైన గంగమ్మకు వజ్రకిరీటాన్ని, బంగారు కవచాలను అలంకరించి దర్శనానికి అనుమతించారు.పొర్లు దండాలు పెట్టుకుంటూ కొందరు, వేషాలు వేసుకుని మరికొందరు అమ్మవారిని దర్శించుకున్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు పొందుటకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

దొర్నిపాడు -మే 12 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడు మండలం లోని రైతులందరూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ నుండి అందించే ప్రతి పథకం పొందుటకువిశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా పొంది ఉండాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమండలంలో మొత్తం 5492 మంది రైతులకు గాను ఇప్పటి వరకు 4773 మంది విశిష్ట గుర్తింపు సంఖ్య పొందినారన్నారు ఇంకా 719 మంది రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందలేదు,విశిష్ట గుర్తింపు సంఖ్య పొందని రైతులకు వ్యవసాయ శాఖవారినుంచివారి ఫోన్లకు సమాచారం అందించడం జరిగిందన్నారు.రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందని రైతులకు వ్యవసాయ శాఖ అందించే పథకాలకు అర్హత ఉండదు, అలాగే ఎరువుల పంపిణీ కూడా చేయడం జరగదు.కావున విశిష్ట గుర్తింపు సంఖ్య పొందని రైతులు రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి త్వరగా రైతు విశిష్ట సంఖ్య పొందగలరని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ప్రమీల కోరారు.

# జి రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ 15న దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, జి.రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీన చేపట్టే దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను నంద్యాల జిల్లాలో విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి పిలుపునిచ్చింది. మంగళవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్.బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ పేదలకు కొంగుబంగారంలా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం క్రమంగా నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని, నిధుల కోత విధిస్తూ కూలీల పొట్ట కొడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, 15వ తేదీన జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులు జరిగే ప్రతి గ్రామంలోనూ సమ్మె నిర్వహిస్తున్నమన్నారు. కావున ఈ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోస్పాడు మండల కార్యదర్శి నక్క నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన సిబ్బందికి ప్రజా సహకారం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 12

గ్రామాలలో జనగణన నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని మండల తహసీల్దార్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు భోజనం పెద్దదేవలాపురం సంత జూటూరు గ్రామాల్లో సిబ్బంది నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని తాసిల్దార్ పరిశీలించారు. సంత జూటూరు గ్రామంలో జరుగుతున్న జనగణన సర్వే పనులను తాసిల్దార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. జనగణనకు సంబంధించిన వివరాలను సేకరించినందుకు వస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పడవద్దని పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీలోగా జన గణన ను పూర్తి చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి కాబట్టి, ఈ విషయంలో జనగణన పూర్తి అయ్యేందుకు ఎన్యూమరేటర్లకు ప్రజలు సిబ్బందికి సంపూర్తిగా సహకరించాలని తాసిల్దారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు, భోజనం పంచాయతీ కార్యదర్శి చంద్ర నాయక్ జూనియర్ అసిస్టెంట్ శ్యామ్, వీఆర్వో కృష్ణ,గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జలధార -జలహారతి ద్వారా పాణ్యం చెరువుకు నూతన హంగులు





చెరువు కట్ట వద్ద వాకింగ్ ట్రాక్, పార్కు,ఓపెన్ జిమ్ పనులకు భూమిపూజ..

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

పాణ్యం మే 12 పల్లె వెలుగు :

గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం జలధార – జలహారతి కార్యక్రమంలో భాగంగా పాణ్యం మండలంలోని పాణ్యం చెరువు కట్ట వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలవనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.పాణ్యం చెరువు కట్ట పరిసరాలను పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సుమారు రూ.48 లక్షల అంచనా వ్యయంతో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కు, బెంచీలు మరియు సోలార్ లైట్ల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జలధార – జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధితో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామీణ జీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాణ్యం చెరువులో పేరుకుపోయిన పూడికను రైతులు స్వచ్ఛందంగా తమ వ్యవసాయ భూములకు తరలించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉపాధి హామీ పథకం కింద రూ.4.5 లక్షల మేర సీడ్ అప్లికేషన్లు మంజూరయ్యాయని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. జలధార పథకంలో భాగంగా అమలు చేస్తున్న చైన్ ఆఫ్ ట్యాంక్స్ విధానంలో పాణ్యం చెరువు



24వ క్యాస్కేడ్‌లోని మూడవ చెరువుగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ విధానం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పశువుల సంరక్షణ కోసం రూ.10 లక్షల వ్యయంతో క్యాటిల్ హాస్టల్ నిర్మాణానికి స్థలం గుర్తించాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకానికి ప్రోత్సాహకంగా రూ.10 లక్షల అంచనా వ్యయంతో ఫిష్ పాండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక హైస్కూల్ చుట్టూ సుమారు 1.5 కిలోమీటర్ల మేర కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని రెండు విడతల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మధుమణి ఈ ఎన్ టి ఫెలోషిప్ కోర్స్

ఒక సంవత్సరం ఈ ఎన్ టి ఫెలోషిప్ కోర్స్ పూర్తిచేసిన డాక్టర్ సురేఖకు సర్టిఫికెట్ ప్రదానం. -యువ ఈ ఎన్ టి వైద్యులకు మధుమణి ఫెలోషిప్ కోర్స్ లో శిక్షణ ఇస్తున్నాం: డాక్టర్ మధుసూదనరావు. -యువ వైద్యులకు ఫెలోషిప్ కోర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం అభినందనీయం: డాక్టర్ రవి కృష్ణ.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాలలో ఉన్న మధుమణి చెవి ముక్కు గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో యువ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులకు ఆధునిక ఈ ఎన్ టి చికిత్స విధానాలలో శిక్షణ ఇవ్వడం కోసం ఒక సంవత్సరం ఫెలోషిప్ కోర్సులను నిర్వహిస్తున్నారు. ఒక సంవత్సరానికి ఒక్క సీటు మాత్రమే అవకాశం ఉంటుంది. గత సంవత్సరం కాలంగా ఈ ఫెలోషిప్ కోర్స్ శిక్షణ పొందిన ఈవో ఈఎన్టీ వైద్యురాలు డాక్టర్ సురేఖకు మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదాన ఉత్సవంలో ఫెలోషిప్ సర్టిఫికెట్ ని మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మధుసూదనరావు, ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ మధుమణి చెవి ముక్కు గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి అత్యంత ఆధునికమైనటువంటి పరికరాలు, ఆధునిక స్టీల్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలు అందిస్తున్నామని, ఇక్కడున్న వసతులతో యువ చెవి ముక్కు గొంతు వైద్యులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారు వివిధ ప్రాంతాలలో అక్కడ ఉన్న ప్రజలకు మెరుగైన ఉన్నత స్థాయి వైద్యం అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఈ ఫెలోషిప్ కోర్సులను ప్రారంభించామని తెలిపారు. ఫెలోషిప్ శిక్షణ పొందే వారికి నెలకు 50వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తున్నామని, గతంలో తమ ఆసుపత్రిలో ఈ కోర్సులో 35 మంది శిక్షణ పొంది వివిధ ప్రాంతాలలో తమ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత ఆధునిక చెవి ముక్కు గొంతు చికిత్సల వసతులు ఉన్న ఆసుపత్రుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచే మధుమణి నంద్యాల ఆసుపత్రిలో యువ వైద్యులకు చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలలో మెలకువలు నేర్పించడం, తద్వారా శిక్షణ పొందిన వారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉత్తమ సేవలు అందించడానికి దోహదపడుతున్నారని మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, డాక్టర్ రోహిత్ లను అభినందించారు. డాక్టర్ చిత్తలూరి మణిదీప్ మాట్లాడుతూ ఉన్నతస్థాయి ప్రమాణాలు కలిగిన అత్యాధునిక పరికరాలు, వసతులతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వైద్యం నంద్యాల స్థాయి వ్యయంతో అందిస్తున్నామని, ప్రతి ఏటా నిర్వహించే ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం ఈ సంవత్సరం కూడా జూలై నెలలో నిర్వహించబోతున్నామని, వందమంది నిరుపేద రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామని ప్రకటించారు. ఫెలోషిప్ కోర్స్ పూర్తి చేసిన డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ఒక సంవత్సరం కాలంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సలు ,వైద్య చికిత్సలు అందించడంలో చక్కటి తర్ఫీదును ఇచ్చినందుకు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన్ రావుకు డాక్టర్ మణిదీప్ కు డాక్టర్ రోహిత్ కు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ శిక్షణ తాను ప్రాక్టీస్ చేసే ప్రాంతంలో ప్రజలకు మంచి సేవలు అందించడానికి ఉపకరిస్తుందని, ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందుబాటులో ఉన్న వ్యయంతో చేయాలన్నదే తన ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ,నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, , నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,డాక్టర్ చిత్తలూరి మణిదీప్,డాక్టర్ రోహిత్, మధుమణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని కర్నూలే లక్ష్యం: 45 లక్షల మొక్కలు నాటేందుకు భారీ ప్రణాళిక





- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వెల్లడి
- జిల్లాలో కేవలం 6 శాతమే పచ్చదనం.. పెంపునకు పక్కా కార్యాచరణ
- కాల్వబుగ్గ నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

పర్యావరణ సమతుల్యతను కాపాడి, పచ్చని కర్నూలును భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటేలా భారీ కార్యాచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలోని నర్సరీని సందర్శించిన ఆమె, మొక్కల పెంపకం తీరును స్వయంగా పరిశీలించారు. తక్కువగా ఉన్న పచ్చదనంపై ఆందోళన: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పచ్చదనం 36 శాతం ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం అది కేవలం 6 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు యుద్ధ ప్రాతిపదికన అన్ని శాఖలను సమన్వయం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. శాఖల వారీగా లక్ష్యాలు: డ్వామా : 10 లక్షల మొక్కలు. అటవీ శాఖ: 10 లక్షల మొక్కలు. ఇతర విభాగాలు: విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ద్వారా మరో 25 లక్షల మొక్కలు నాటనున్నారు. నర్సరీలలో మొక్కల లభ్యత: ప్రస్తుతం డ్వామా ఆధ్వర్యంలో మూడు ప్రధాన నర్సరీలలో మొక్కల పెంపకం సాగుతోందని కలెక్టర్ వివరించారు. కాల్వబుగ్గలో 3 లక్షలు, ఆలూరులో 3.5 లక్షలు, బనవాసిలో 3 లక్షలకు పైగా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటిలో ప్రధానంగా సీతాఫలం, టేకు, నేరేడు, ఉసిరి, చింత, కానుగ, వేప వంటి పర్యావరణానికి మేలు చేసే జాతులను పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ఒక మొక్క: జూన్ నెలలో వర్షాలు ప్రారంభం కాగానే ఈ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ప్రతి కుటుంబం ఒక మొక్క నాటేలా ప్రోత్సహిస్తాం. మున్సిపల్ పరిధిలో ప్రతి దుకాణదారునికి ఒక మొక్క అందించి, దాని సంరక్షణ బాధ్యతను వారికే అప్పగిస్తాం. జాతీయ రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోని ఖాళీ స్థలాలను పచ్చదనంతో నింపుతాం. "మొక్కలు నాటడం ఒక ఎత్తయితే, వాటిని సంరక్షించడం మరో ఎత్తు. 45 లక్షల మొక్కలు బతికితే జిల్లాలో ఒక శాతం పచ్చదనం పెరుగుతుంది. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు మంచి గాలిని అందించడం మనందరి బాధ్యత," అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఇన్చార్జ్ ఆర్డీఓ అనురాధ, డ్వామా పీడీ నరసింహ రెడ్డి, ఏపీడీ పద్మ, తహశీల్దార్ విద్యాసాగర్, ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో మరమ్మత్తుకు నోచుకోని బోరు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 12 :

బండి ఆత్మకూరులోని మెయిన్ ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న బోరింగ్ కు మరమ్మత్తులు చేయించాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలం నుండి ఈ బోరు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ బోరు వద్ద ప్రాథమిక పాఠశాల తో పాటు, అంగన్వాడి సెంటర్ కూడా ఉంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని కూడా నిర్వహిస్తున్నారు. వీరందరితోపాటు చుట్టుప్రక్కల ఉన్న ప్రజలకు సైతం నీటి అవసరాలు ఎంతో ఉన్నాయి. పాఠశాల వద్దకు, అంగన్వాడి సెంటర్ వద్దకు, అధికారులు ఎన్నో మార్లు సందర్శించినప్పటికీ ఈ బోర్ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. నీటి అవసరాల కోసం ఈ ప్రాంత ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించి బోరింగును మరమ్మతులు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## -నంద్యాల పీవీ నగర్

నంద్యాల రూరల్. మే 12 (పల్లె వెలుగు ) :

చింతలపల్లి వాసు ఆధ్వర్యంలో నంద్యాల పీవీ నగర్ లోని మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులు భక్తి ప్రవృత్తులతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు దాతల సహకారంతో మరియు చింతలపల్లి వాసు నరసింహ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ



కార్యక్రమంలో చింతలపల్లి వాసు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి బయట పేట అరుంధతి నగర్ సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో చేస్తున్నాను అని తెలిపారు. మరియు భవాని పూజ. ముగ్గుల పోటీలు. వినాయక చవితి ప్రతి ఇంటికి మట్టిగణేష్ విగ్రహాలు . మరియు ఉగాది పండగ



రోజు ఇంటింటికి కాసాయి జెండాలుఇస్తున్నామని తెలిపారు హిందువుని గర్వించు-హిందువుగా జీవించు.

# ఇంటింటి విద్యా ప్రచారంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు

దొర్నిపాడు మే 12 పల్లె వెలుగు న్యూస్



రాజకీయ నాయకులు ఇంటింటికి వెళ్లి ఓట్ల కోసంచేసే ప్రచారం విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను బడిలో చేర్చుకునేందుకు బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు, ప్రభుత్వము విద్యార్థులకు రుచికరమైన భోజనం, వైద్య పరీక్షలు, ఉత్తమ విద్యను అందించేందుకు లక్షలు,కోట్లు ఖర్చు చేసిప్రభుత్వ బడలను కళాశాలలను నిర్మించింది, బడి ఈడు పిల్లలు బయట ఉండకుండా బడిలో ఉండి విద్యను నేర్చుకోవాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామాలలో విద్యా ప్రమాణాలను గురించి ప్రచారం చేస్తున్నారు మంగళవారం చాకరాజు వేములగ్రామంలో ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులతోమాట్లాడిబడిలో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు హెచ్ఎం చెన్న కేశ్వరి మాట్లాడుతూ దొర్నిపాడు చాకరాజు వేముల గ్రామాలలో సుమారు పదిమంది పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులతో మాట్లాడమన్నారు ఈ కార్యక్రమాన్ని బడులు తెరిచేంతవరకు చేపట్టి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేస్తామని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో సి.వి రమణయ్య ,మురళి, శివకుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నోయిడా కార్మికుల ఆందోళనలు జీవన హక్కుల పోరాటం

మే 12 పల్లె వెలుగు న్యూస్

దేశంలో కార్మిక వర్గం నేడు ఎదుర్కొంటున్న సంక్షోభం సాధారణ ఆర్థిక సమస్య కాదు; అది పాలక వర్గాల విధానాల వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్న సామాజిక-ఆర్థిక సంక్షోభం. వేతన స్తంభన, పని గంటల పెంపు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఒప్పంద కార్మిక వ్యవస్థ విస్తరణ, ఉద్యోగ భద్రత లేకపోవడండవంటి నాలుగు అంశాలు కలిసి కార్మికుల జీవితాలను అస్థిరత్వం లోకి నెట్టేవేశాయి. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఇటీవల జరిగిన కార్మిక నిరసనలు వారి సమస్యలను వెలుగులోకి తెచ్చాయి. నోయిడా, ఫరీదాబాద్ వంటి పారిశ్రామిక కేంద్రాలు దేశ అభివృద్ధికి ప్రతీకలుగా చూపబడుతున్నాయి. "డబుల్ ఇంజిన్ అభివృద్ధి" అనే రాజకీయ నినాదాన్ని ఈ ప్రాంతాల వేగవంతమైన పరిశ్రామికీకరణను ఆధారంగా చేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఈ అభివృద్ధి నమూనా లోపలికి చూసినట్లయితే అది కార్మికులపై అసమానతల నిర్మాణం అని స్పష్టమవుతోంది. సంపద సృష్టి పెరుగుతున్నా, ఆ సంపదలో కార్మికుల వాటా (వారి కుటుంబాల జీవనానికి సరిపడా వేతనం) తగ్గిపోతోంది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే



రాజకీయ పార్టీ అధికారంలో ఉండటం వల్ల నిర్ణయాలు వేగంగా తీసుకోగలమనే వాదన ఉంది. కానీ అదే పరిస్థితి కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎందుకు కనిపించడంలేదు? ఇదే ప్రస్తుతం ప్రధాన ప్రశ్న, చర్చ. వాస్తవానికి "డబుల్ ఇంజిన్" అనేది అభివృద్ధిని వేగవంతం చేసే యంత్రంగా కాకుండా, కార్పొరేట్ ప్రయోజనాలను వేగంగా అమలు చేసే విధానంగా మారిందనే విమర్శలు బలపడుతున్నాయి. మొదటిగా, కార్మికులకు వేతనాలు చెల్లించే విషయంలో ఈ డబుల్ ఇంజన్ సర్కార్లు పూర్తిగా విఫలమయ్యాయి. ద్రవ్యోల్బణం నిరంతరం పెరుగుతుండగా, కనీస వేతనాలను తగిన విధంగా సవరించటం లేదు. ఫలితంగా, నిజ వేతనాలు క్షీణిస్తున్నాయి. ఒకవైపు కంపెనీల లాభాలు పెరుగుతుంటే, మరోవైపు కార్మికుడు తన కుటుంబాన్ని పోషించడానికే ఇబ్బంది పడుతున్నాడు. ఇది కేవలం ఆర్థిక అసమానత మాత్రమే కాదు; ఇది సామాజిక అన్యాయం. రోజుకు కార్మికులు 10 నుంచి 12 గంటలు పని చేస్తున్నా డబుల్ ఇంజన్ సర్కార్ కు, కార్మిక శాఖ అధికారులకు పట్టడం లేదు. అదే 'చట్టం' అని భావిస్తున్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. రెండవది, ఒప్పంద కార్మిక వ్యవస్థను నియంత్రించాల్సిన చోట, దాన్ని మరింత ప్రోత్సహించడం జరుగుతోంది. భారీ పరిశ్రమలలో శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు కార్మికులను నియమించడం సర్వ సాధారణమైంది. దీనివల్ల యజమానులు బాధ్యతల నుండి తప్పించుకుంటున్నారు. కార్మికుడు ఏ క్షణమైనా ఉద్యోగం కోల్పోయే భయంతో జీవించాల్సి వస్తోంది. ఈ అస్థిరతే నోయిడా కార్మికుల ఆందోళనల వెనుక ప్రధాన కారణం.నిరసనలకు బాహ్య శక్తులు కారణమని ఆరోపించడం ద్వారా బాధ్యతల నుండి తప్పించుకునే రాజకీయ వ్యూహం, అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించడం జరుగుతోంది. "పాకిస్తాన్, అర్బన్ నక్సల్స్" వంటి పదజాలం ఉపయోగించడం ద్వారా కార్మికుల అసంతృప్తిని దేశద్రోహంతో ముడిపెట్టే ప్రయత్నం కనిపిస్తోంది.

# గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు

దొర్నిపాడు -మే 12 పల్లె వెలుగు న్యూస్



శ్రీరామచంద్రునికి నమ్మిన బంటు అయిన ఆంజనేయుని జయంతి వేడుకలను దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న హనుమంతుని దేవాలయాల యందు మంగళవారం అంగరంగ వైభవంగా జయంతి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు భక్తులు జరుపుకున్నారు, మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామికి ఉదయం 6 గంటలకు పంచామృతాలతో అభిషేక పూజ అనంతరం ఆకు పూజ మహా నైవేద్యం, మహా మంగళహారతులతో పూజలు నిర్వహించారు, పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రజలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆ భగవంతుని కృపా కరుణాకటాక్షం కలగాలని పురోహితులు దీవించారు, ఈ కార్యక్రమంలో ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## ఓర్వకల్‌లో అగ్నిమాపక కేంద్రానికి స్థల పరిశీలన

- 60 సెంట్ల భూమిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్
- పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ఓర్వకల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) కోసం ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని ఓర్వకల్‌లో అగ్నిమాపక సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టారు. అంశాల వారీగా క్షుణ్ణంగా తనిఖీ: ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. అగ్నిమాపక కేంద్రం నిర్మాణం కోసం సుమారు 60 సెంట్ల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ స్థలానికి సంబంధించిన భౌగోళిక పరిస్థితులు, ప్రధాన రహదారితో ఉన్న అనుసంధానం (కనెక్టివిటీ), అగ్నిమాపక వాహనాల రాకపోకలకు వీలుగా ఉండే రవాణా సౌకర్యాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులకు ఆదేశాలు: అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు సంబంధించి సాంకేతిక పరమైన అంశాలపై జేసీ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. సమన్వయం: రెవెన్యూ మరియు అగ్నిమాపక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. వేగవంతం: నిర్మాణానికి కావాల్సిన అనుమతులు, ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలి. ప్రజా అవసరాలు: అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాలు వేగంగా బయలుదేరేలా స్థలం అనుకూలత ఉండాలని ఆదేశించారు. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బజారి, ఉప తహశీల్దార్ ఎం. సతీష్, మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యే అసలైన సంపద

పల్లె వెలుగు :



విద్య అజ్ఞానాన్ని పారదోలే ఆయుధం మనలోని అవివేకాన్ని తగ్గించి జ్ఞాన లోకాన్ని చూపిస్తుంది. కటిక చీకటిలో జ్ఞాన దీపాన్ని వెలిగిస్తుంది. పశువును మనిషిగా మార్చే గొప్ప శక్తి విద్య బతుకుకు బాసటగా నిలిచేది విద్య. విద్య సంస్కారానికి మూలం చదువు అంటే కేవలం మార్కులు ర్యాంకులు కాదు. ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసి ప్రగతికి పురోగతికి పాటుపడే శక్తి నిచ్చేది సమాజంలో తలెత్తుకొని తిరిగే సంస్కారం ఇచ్చేది పోటీ ప్రపంచంలో విజేతగా నిలిపేది విద్య. విద్యతో వినయం క్రమశిక్షణ పరిశీలన పరిశోధన పరికల్పన పరిష్కార నైపుణ్యతఅలవడుతుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచి అభివృద్ధకర ఆలోచనలకు ఆలంభణగా నిలుస్తుంది. అక్షర జ్ఞానం అభివృద్ధికి ఆయుధం వ్యక్తి వికాసానికి వేగుచుక్క కష్టాల్లో ఉన్న వారిని విద్య కల్పవృక్షంలా కాపాడుతుంది. విద్య ఉపాధికి ఉత్పత్తికి ఉత్పాదకతకు ఊతంగా నిలుస్తుంది. విద్య పేదరికాన్ని జయించే శక్తిని సమకూరుస్తుంది. దొంగలు దోచుకోలేనిది బంధువులు పంచుకోలేనిది విద్యా బోధన దానం చేసిన కొద్ది పెరిగేది విద్య ఒక్కటే. విద్య మానవ వనరుల ప్రతిభ వికాసానికి పునాది. సర్కారు బడిలో పిల్లల్ని చదివిద్దాం సమాజానికి వెలుగునిద్దాం. విద్యలో తెలంగాణను అగ్రస్థాయిలో నిలుపుదాం. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్.

# మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్







**మంత్రి నిమ్మలకు ఫరూక్, షరీఫ్ ల ప్రశంసల జల్లులి**

**రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**కూటమి శ్రేణుల భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీ**

పాలకొల్లు, మే 12. పల్లె వెలుగు :

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండిఫరూక్ అన్నారు. మంగళవారం పాలకొల్లు నియోజకవర్గంలో పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో రూ 2.59 కోట్లుతో బ్రిడ్జిలు, రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రులు ఫరూక్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. పాలకొల్లు పట్టణ 27వ వార్డులో రూ 1.93 కోట్లతో కమ్యూనిటీ భవన ముస్లిం షాది ఖానా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ 4.52 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిన్నూరు గ్రామం నుంచి పాలకొల్లు లోని ముస్లిం షాది ఖానా వరకు కూటమి పార్టీ శ్రేణులతో కలిసి మంత్రులు ఫరూక్, నిమ్మల, షరీఫ్ లు మోటార్ సైకిల్ నడుపుతూ భారీ ర్యాలీగా వచ్చారు. ఈ ఈ కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో సందడి, నూతన ఉత్సాహం చోటు చేసుకుంది. షాదీ ఖానా వద్ద జరిగిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఫరూక్, షరీఫ్ లను గజమాలవేసి శాలువా కప్పి మంత్రి నిమ్మల ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతిని కేవలం హామీలతో కాదు, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు తీసుకువెళ్తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 3766 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయడం ద్వారా కూటమి చిత్తశుద్ధిని నిరూపించామన్నారు. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు . మంత్రి నిమ్మల గురించి ప్రస్తావిస్తూ ఓ బ్రాండ్ వంటి వారిని, ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్నంగా ఉంటుందని స్మశానంలో సైతం మంచం వేసుకొని పడుకుంటారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు వచ్చినప్పుడు మంత్రి నిమ్మల ప్రజలతో కలిసిన తీరు, మాట్లాడిన విధానాన్ని వివరిస్తూ పూర్తి పరిజ్ఞానం గల పొలిటిషన్ గా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ 1983 వరకు హైదరాబాద్ పాతబస్తీలో మత ఘర్షణలు ఉండేవని, ఆ తర్వాత ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత ఘర్షణ లేకుండా ఎన్టీఆర్, చంద్రబాబులు కాపాడారన్నారు. మైనార్టీ వర్గీయులకు మేలు జరిగిందంటే టిడిపి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. తొలిసారిగా 1985లో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. మైనార్టీలకు ఎటువంటి మేలు చేయకపోగా దగా మోసం చేసింది మాత్రం వైసిపి ప్రభుత్వం లోనే అన్నారు. మైనార్టీ వర్గీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు గురించి మాట్లాడుతూ మీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండడం నియోజకవర్గ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు అదృష్టం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై కష్టాలు, అవసరాలు తెలుసుకునే నిమ్మల రాజకీయాల్లో రాణించడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఇటీవల యువనేత,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రిగా, శాసనసభ్యునిగా, అన్ని విషయాల్లో నిమ్మలదే ఎప్పటికీ మొదటి స్థానం అని, ఆయన స్థానం కోసం పోటి పడకుండా రెండు నుంచి పోటీ పడాలని చెప్పారని గుర్తు చేశారు. నిమ్మల ఏ పనైనా అంకితభావంతో పూర్తి చేస్తారని, ఆయన ప్రజలు కార్యకర్తల మనసుల్లో నిలిచిపోతారన్నారు. పాలకొల్లులో వైసీపీకి అభ్యర్థి దొరకడమే కష్టమని, మరో 30 ఏళ్ల వరకు నిమ్మలదే స్థానమని షరీఫ్ తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం ద్వారా మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలకు సరైన సంక్షేమం, అభివృద్ధి జరగలేదని విమర్శించిన మంత్రి, ఆ సమయంలో జరిగిన ఘటనలు ముస్లిం వర్గీయులు ఇంకా మర్చిపోలేదన్నారు. మూడు రాజధానుల బిల్లు సమయంలో శాసన మండలిలో స్పీకర్ షరీఫ్ పై వైసీపీ సభ్యులు మూకమ్మడిగా దాడి చేయడం, ఓ మంత్రి గుండెలపై గుద్ది కులాన్ని సైతం దూషించి అరాచకం సృష్టించిన సంఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ఇమామ్‌లకు నెలకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు చొప్పున 10 వేల మందికి రూ. 90 కోట్ల గౌరవ వేతనాలు అందిస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున 72 మందికి రూ. 72 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్‌లు, సభ్యులను నియమించడం ద్వారా మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించామని మంత్రి వివరించారు. విద్యా రంగంలో కూడా మైనార్టీలకు ప్రోత్సాహం అందిస్తూ ఇటీవల జరిగిన డి ఎస్ సి లో 1650 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సీఈడియం ద్వారా 2800 మందికి టెట్ కోచింగ్ అందించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా 4.38 లక్షల మందికి రూ. 3,511 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తుండగా, తల్లికి వందనం పథకం ద్వారా 92 వేల మందికి రూ. 127 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చుతున్నామని వెల్లడించారు. ఇక 19,215 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ. 263.95 కోట్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన ముస్లిం షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేలా మంత్రి రామానాయుడు ప్రత్యేక నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఒక్కటే కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు అభివృద్ధి కోసం తపిస్తూ కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చేలా కష్టపడుతున్నారని, ఆయన పడే కష్టాన్ని వెలకట్టలేమని దేవుడిచ్చిన ఓపిక ఒక వరం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి, నరసాపురం పార్లమెంట్ టిడిపి మైనార్టీ విభాగ అధ్యక్షులు మహమ్మద్ జానీ, పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ సిలార్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఎర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, రీయా, పీతల శ్రీనివాస్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ డోర్ నెంబర్లతో విప్లవాత్మక మార్పు



కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబర్ల ద్వారా పౌర సేవల్లో విప్లవాత్మక మార్పు వస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు, అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డిజిటల్ డోర్ నంబర్ల ద్వారా ప్రతి ఇంటికి ప్రత్యేక క్యూఆర్ కోడ్ అనుసంధానమవుతుందని, దీని ద్వారా ఆస్తి వివరాలు, పన్ను చెల్లింపులు, నీటి సరఫరా, ట్రేడ్ లైసెన్స్, పౌర సేవలకు సంబంధించిన అన్ని వివరాలు ఒకే వ్యవస్థలో అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా పౌర సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటికే చేరుతాయని ఆయన పేర్కొన్నారు. దీని కోసం నియమించిన నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు సమర్థవంతంగా పనిచేసి, అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటి ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ లో దళితులకు న్యాయం అందని ద్రాక్ష

**కదిరికోట బతుకమ్మ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు.**



**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఎక్కడైనా పోలీస్ స్టేషన్లు ఉన్నవి బాధితులకు న్యాయం చేయడానికి కానీ పెద్ద కడుబూరు పోలీస్ స్టేషన్ మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం ఇక్కడ బాధితులకు న్యాయం చేయడం అన్నది అస్సలు జరగదు. ఇక్కడ బాధితుల పక్షాన కాకుండా నిందితుల పక్షాన న్యాయం జరగడం కద్దు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ఎస్సై నిందితులకు రక్షణ కవచంగా నిలుస్తున్నారంటే ఇక్కడ అవినీతి ఎంతగా పేరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు.ఎందుకు ఒక ఎస్సై అన్యాయం చేసిన వ్యక్తి పై కేసు ఫైల్ చేయకుండా బాధితులను పిలుస్తూ రండి మీకు న్యాయం చేస్తాను అంటూ పంచాయతీ పెద్దగా వ్యవహరించడం కోసమెరుపు.పోలీస్ స్టేషన్లు న్యాయం చేయడానికా లేక పంచాయతీలు తీర్చడానికా అన్న సందేహం వ్యక్తం అవుతుంది. దీనిని బట్టి చూస్తే ఇక్కడ ఎస్సై పంచాయతీల పెద్దగా వ్యవహరిస్తున్నాడు అన్నది అక్షర సత్యం. ఎస్పీ ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ మండలంలోని బాధితులకు ముఖ్యంగా దళితులకు న్యాయం అన్నది అందని ద్రాక్షలా మారుతుంది. వివరాల్లోకి వెళితే పెద్ద కడబూరు మండలం బాపులు దొడ్డి గ్రామంలో మాణిక్యమ్మ అనే దళిత మహిళ తన కొట్టం ముందు రెండు కొబ్బరి చెట్లను పెంచుకుంది. దళితులు అంటే చిన్నచూపు చూస్తున్న బోయ మునిగేరి నరసింహులు అనే వ్యక్తి దళితులు మా పక్కన నివసిస్తారా అని కోపంతో అహంకారంతో ఆమె పెంచుకున్న చెట్లను అతను కావాలనే నిప్పంటించి కాల్చివేశాడు.ఎందుకు కాల్చివేశావని అడిగితే నా ఇష్టం అంటూ పొగరుగా సమాధానం ఇచ్చాడు.వారికి జరిగిన నష్టానికి బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫోటోలు మరియు సిసి ఫుటేజ్ చూపించి న్యాయం కోసం ఆశ్రయించగా అక్కడి ఎస్ఐ న్యాయం చేయకుండా నిందితుల పక్షాన నిలబడి బాధితులను దుర్భాషలాడటం వారినే బెదిరించడం పరిపాటిగా మారిపోయింది. ఎస్సై మారుతి నిందితులపై కేసు ఫైల్ చేయకుండా పలుమార్లు బాధితులను పోలీస్ స్టేషన్ కు రండి మీకు న్యాయం చేస్తాను అంటూ పంచాయతీకి ఆహ్వానించడం గమనార్హం. ఎస్సై ఉన్నది కేసులు కట్టి న్యాయం చేయడానికా లేక పంచాయతీలు చేసి దౌర్జన్యంగా రాజీలు చేయటనికా అన్నది పెద్ద ప్రశ్న.బాధితులు బోయ నరసింహులు అధికారానికి దౌర్జన్యానికి భయపడి వేరొక ఊరిలో నివసించడానికి వెళ్లారు. దళితుల చెట్లను కాల్చి దళితులను భయభ్రాంతులకు గురిచేసి, వారిని గ్రామ బహిష్కరణ చేసి, మరియు దళితులకు ఆర్థిక నష్టాన్ని కలిగించిన నరసింహులు పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి కానీ ఎస్సై మారుతి నిందితుడు బోయ నరసింహులు పై ఎందుకు అంత ప్రేమ అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎందుకు అతడిని కేసు నుండి తప్పించాలి అని అనుకుంటున్నాడో నిజం దేవుడికెరుక. ఎస్సై తమ గోడు వినడని తెలుసుకున్న బాధితులు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మను ఆశ్రయించడం జరిగింది. ఆమె బాధితులను తీసుకొని ఎస్పీ దగ్గరికి వెళ్లి న్యాయం కోసం ఆశ్రయించగా ఎస్సై మారుతి పదే పదే మరల వారిని పంచాయతీకి ఆహ్వానించడం కొసమెరుపు.దళిత నాయకురాలు బతుకమ్మ ఎస్సై మారుతి దురాగతాన్ని పత్రికా ముఖంగా తెలియజేసింది. దాంతో ఆగ్రహించిన ఎస్సై నా మీద పత్రికలపై వార్తలు రాయిస్తావా నేను కేసు కట్టను నీకు దిక్కున్న చోట చెప్పుకో ఎవరికీ చెప్పకుంటావో చెప్పుకో అయినా కూడా నేను కేసు కట్టను అంటూ ఆమెతో దురుసుగా మాట్లాడడం జరిగింది. దళితులకు అన్యాయం జరిగినప్పుడు, వారిని గ్రామ బహిష్కరణ చేసినప్పుడు,వారికి ఆర్థిక నష్టాన్ని కలుగజేసినప్పుడు, నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని చట్టాలు స్పష్టంగా చెబుతున్నా ఎస్ఐ మారుతి దీనిని వ్యక్తిగతంగా గా తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే చొరవ తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని దళిత నాయకులు కోరుతున్నారు.

# నేర కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు







**నేర చరిత్ర ( క్రికెట్ బెట్టింగ్) నేపథ్యం కలిగిన వ్యక్తికి కౌన్సిలింగ్ నిర్వహించిన కర్నూలు ఒకటవ పట్టణ సిఐ మారుతి శంకర్.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు ఓల్డ్ టౌన్ ఖలీల్ స్ట్రీట్ కుచెందిన కె. మజీత్ ఖాన్ నేర నేపథ్యం కలిగి ఉండడంతో మంగళవారం ఉద యం కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సి లింగ్ నిర్వహిం చారు. శాంతిభద్ర తలకు భంగం కలిగిం చే విధంగా ఎటువంటి నేర కార్యకలా పాలకు పాల్పడకూడదని,భవిష్యత్తులో ఎటువంటి చట్ట వ్యతిరేక చర్య లకు దూరంగా ఉండాలని పాల్గొన రాదని హెచ్చరించారు. అనంతరం అతనిని గౌరవనీయ కర్నూలు అర్బన్ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరుపరచారు.ముందస్తుగా 6నెలల బాండ్ కాలపరిమితిలో నేరానికి పాల్ప డితే, పూచీకత్తు మొత్తం ప్రభుత్వా నికి జప్తు అవుతుందని మరియు చట్టపర మైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎటు వంటి నేరాలకు పాల్పడకుండా ఉండేం దుకు తహసీల్దార్ వద్ద రూ.లక్ష రూపా యల పూచికత్తుతో బైండో వర్ చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు కొనసాగుతాయని కర్నూలు పోలీసు అధికారులు తెలిపారు.

## నదుల స్వచ్ఛతకు ప్రజల సహకారం అవసరం -కమిషనర్ చల్లా ఓబులేసు

**కే.సి. కెనాల్, హంద్రీ నది ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన**

**నదుల ఇరువైపులా వెంటనే శుభ్రత పనులకు ఆదేశాలు**

**కొండారెడ్డి బురుజు అన్న క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం**






**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో నదుల స్వచ్ఛత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కే.సి. కెనాల్, హంద్రీ నది ప్రాంతాల్లో ముమ్మరంగా పరిశీలించారు. నదుల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నదులు ఇరువైపులా వెంటనే శుభ్రత పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్ నిర్వహణలో లోపాలు గుర్తించిన ఆయన నిర్వాహకులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 8 మంది సిబ్బంది ఉండాల్సిన చోట కేవలం నలుగురు మాత్రమే విధుల్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. సూపర్వైజర్‌ను మార్చాలని సిటి సూపర్వైజర్‌కు ఆదేశించారు. అదే విధంగా రైతు బజార్ వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు జిలాని, రమేష్, నాగేశ్వరరావు, అనిల్, మునిస్వామి, కుర్మయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు -ఏవో

**మహానంది, పల్లె వెలుగు**



ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు,మహిళలకు యూనిట్ ధరలో 50 శాతం సబ్సిడీ చొప్పున, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ చొప్పున రాయితీపై యంత్ర పరికరాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు, కోత నూర్పిడి యంత్రాలు, వరి గడ్డి చుట్టే యంత్రాలు తదితర వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. కావలసినవారు ఈనెల 19 వ తేదీ లోపల రైతు సేవా కేంద్రాల్లో, ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. అర్హత గల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. లింకు ద్వారా సొంతంగా వ్యవసాయ యంత్ర పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

## అంగరంగ వైభవంగా

# హనుమాన్ జయంతి వేడుకలు

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో.**





**ఆదోని (పల్లె వెలుగు) :**



ఆదోని నియోజకవర్గంలోని శ్రీ అనంత మంగళ ఆంజనేయస్వామి దేవాలయం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సాయిబాబా నగర్‌లోని వెలసిన శ్రీ ఆంజనేయస్వామిని టీడీపీ జిల్లా అధ్యక్షులు గుడిసె అది కృష్ణమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడిసె ఆది కృష్ణమ ను ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు సందర్భంగా గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం నాయి బ్రాహ్మణ కుల సభ్యులందరికీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరికీ ఆంజనేయస్వామి ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు.

# రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

**రొయ్యల రైతులపై అదనపు భారం మోపే విధంగా ఫీడ్ ధరల పెంపు సమంజసం కాదన్న మంత్రి.**

**పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ.**

**రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.**

**పల్లె వెలుగు అమరావతి .**

రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ. 8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ.10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. ఏ పి ఎస్ ఏ డి ఏ చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని



మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించండి





**మే 21వ తేది నుండి జూన్ 2వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు.**

**మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,115 మంది విద్యార్థులు. ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు వ్రాయనున్న 5,928 మంది విద్యార్థులు. 43 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ.**

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్ఐఓ శంకర్ నాయక్, ఎఓ సుభాకర్, డిఈసి మెంబర్లు సునీత, శ్రీకాంత్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 21వ తేది నుంచి జూన్ 2వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 10,115 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 5,928 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం 43 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# నేర నియంత్రణ , ప్రజల భద్రతే లక్ష్యం

**రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ .**

**నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.**







**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత,శాంతిభద్రతల పరి రక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసా గిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకు అనుమా నాస్పద వాహనాలను తనిఖీ లు చేపడుతున్నారు. అనుమానస్పద వ్యక్తులను ఆరాతీస్తున్నారు. సోమ వారం రాత్రి నుండి తెల్లవారుజా ము వరకు కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తి కొండ,ఆదోని సబ్ డివిజన్లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. కర్నూలు పట్ట ణంలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా, కర్నూలుట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. కర్నూలు ఒకటవ పట్టణ సిఐ మారుతి శంకర్ తన పోలీసు సిబ్బందితో మంగళవారం ఉదయం కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోహరాపురం మరియు ఇందిరమ్మ నగర్ ప్రాంతాలలో అనుమానాస్పద ప్రాం తాల్లో పలు నేరా లలో పాల్గొనే అవకాశంఉన్న నేరస్తుల ను గుర్తించేందుకు తనిఖీలు చేపట్టారు. బ్లూ కోల్ట్స్ బృందాలు మరియు క్యూ ఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టు దిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టా రు.డ్రంక్ & డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చారు. రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ప్రజలు పోలీసులకు సహ కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్క డైనా అనుమానాస్పద ఘటనలు గమ నించిన వెంటనే పోలీసులకు సమాచా రం,ఇవ్వాలనిసూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వజ్ర అభయ నవ రూప ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 12**

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని అబ్బాస్ టాకీస్ సమీపంలోని సోగనూరు రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ వజ్ర అభయ నవ రూప ఆంజనేయస్వామి దేవాలయంను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి, శ్రీ హనుమంతుని కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు చైర్మన్, పట్టణ మరియు మండల కమిటీ సభ్యులు, వార్డు నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలా నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి









**రైలు ప్రయాణికులకు ఆధునిక వసతి, తక్కువ చార్జీ, సురక్షిత ప్రయాణం లక్ష్యం.**

**అట్టహాసంగా గుంతకల్లు - మార్కాపురం పగటిపూట ఫ్యాసింజర్ రైలును ప్రారంభించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

విమానాశ్రయంలా నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి చేశామని, మరింత ఆధునికరించి రైలు ప్రయాణికులకు ఆధునిక వసతి, తక్కువ చార్జీ, సురక్షిత ప్రయాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని, నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల చిరకాలిక స్వప్నం నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటిపూట రైలును నేడు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డి ఆర్ ఎం సుధేష్టసేన్ తో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుంతకల్లు వయా నంద్యాల మీదుగా మార్కాపురం రోడ్డు వరకు నూతన ఫ్యాసింజర్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా రైల్వే స్టేషన్ లో రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన నూతన రైలు ప్రారంభ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలు అమ్మా నంద్యాల నుంచి గుంతకల్లు వైపు పగటిపూట ఒక్క రైలు లేదు, అన్ని రైళ్లు అర్ధరాత్రి ఉన్నాయి ఎలాగైన్ పగటి పూట ఫ్యాసింజర్ రైలు నడిచేలా చూడాలని వినతి పత్రాలు ఇచ్చారని, ప్రజల వినతిని తాను పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్టవ్ దృష్టికి తీసుకెళ్లగా ఒక్క క్షణం ఆలోచించ కుండా మీ విన్నపంను త్వరలో కార్యరూపం ధాలుస్తానని, వెంటనే రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులు కూడా వెంటనే స్పందించి నేడు నూతన రైలును ప్రారంభించుకుంటున్నామని, నంద్యాల జిల్లా ప్రజల తరుపున కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్ కు, దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల మీదుగా అజ్మీర్, శబరి మల, కడప ఇస్తేమాలకు ప్రత్యేక రైళ్లు వేయించామని, రైలు ప్రయాణికుల కోరిక మేరకు నంద్యాల మీదుగా మరి కొన్ని రెగ్యులర్ రైళ్లు నడిసేలా చూస్తామని, నంద్యాల, బనగానపల్లె, కోవెలకుంట్ల, బేతంచెర్ల, డోన్ రైల్వే స్టేషన్లలో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నూనెపల్లి రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణం భూసేకరణ సమస్య వివరించగా తప్పకుండా చేద్దాం అన్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే రూ. 24 కోట్లతో నంద్యాల రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు జరుగుతున్నాయని, నంద్యాలకు రైల్వే గూడ్స్ స్టేషన్ కొత్తగా మంజూరు అయిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రకటించారు. నంద్యాలకు ఫిట్ లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరామని, దశలవారీగా అన్ని రైల్వే సమస్యలు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మీ అందరి సహకారంతో సాధించుకుంటాం అన్న నమ్మకం ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు, రైల్వే శాఖకు వారధిగా ఉంటున్న నంద్యాల, మార్కాపురం జిల్లాల రైల్వే డివిజనల్, జోనల్ జడ్ ఆర్ సి సి సభ్యులు నారాయణ రెడ్డి, వెంకట రంగయ్య, జిన్ను ప్రసాద్ రెడ్డి, నాగేశ్వరావు, అమీర్ బాషా, జుబేర్ బాషా లను డి ఆర్ ఎం, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డి సి ఎం డాక్టర్. ప్రదీప్, సీనియర్ డి పి ఓ క్యాప్తర్ ఆరోరా తదితరులు పాల్గొన్నారు.

# రైలు టికెట్ తీసుకొని రైలులో ప్రయాణించిన నంద్యాల

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల రైల్వే స్టేషన్ లో రైలు టికెట్టు కొనుగోలు చేసి రైలులోని ప్రయాణికులతో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, దక్షిణ మధ్య రైల్వే శాఖ గుంటూరు డి ఆర్ ఎం సుధేష్ణసేన్ కొద్ది దూరం ప్రయాణం చేశారు. మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో పగటి పూట గుంతకల్లు – మార్కాపురం రోడ్డు నూతన రైలు ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, గుంటూరు రైల్వే డివిజనల్ డి ఆర్ ఎం సుధేష్ణసేన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రైలు టికెట్టు తీసుకొని ప్రయాణం చేయాలన్నారు. నంద్యాల రైల్వే స్టేషన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే రైల్వే అధికారులు సాంప్రదాయం పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ వద్ద ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి టికెట్ కౌంటర్ వద్దకు వెళ్లి ఫ్లాట్ ఫామ్ టికెట్ కొని రైల్వే స్టేషన్ లోకి అడుగుపెట్టారు. నూతన రైలు ప్రారంభ సభ అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, రైల్వే అధికారులు స్టేషన్ లోని ఒకటవ ఫ్లాట్ ఫామ్ లోకి వచ్చిన గుంతకల్లు – మార్కాపురం నూతన ఫ్యాసింజర్ రైలుకు జెండా ఊపి ప్రారంభించి కొత్త రైలులో స్టేషన్ నుంచి నూనెపల్లె వరకు ప్రయాణికులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రయాణం చేసి వారి నుంచి సమాచారం అడిగారు. కొత్త రైలు పగటి పూట ఎంతో మేలు జరుగుతుందని మహిళా రైలు ప్రయాణికులు వివరించారు. కొత్త రైలు సాధించిన మీకు ధన్యవాదములు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని అన్నారు.

# మహానంది మండలంలో ఘనంగా

## హనుమాన్ జయంతి వేడుకలు









**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంతోపాటు తిమ్మాపురం, ఆర్ ఎస్ గాజులపల్లె తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం వైశాఖ శుద్ధ బహుళ దశమి ఆంజనేయస్వామివారికి విశేష పంచామృతాభిషేకాలు, సింధూర అలంకారాలు, వడమాలధారణ, ఆకుపూజలు, నీరాజన మంత్రపుష్పాలు, మహామంగళ హారతులు వంటి పూజలను భక్తితో జరుపుకున్నారు. ఈ కార్యక్రమలను మహానందిలో దేవస్థానం ఏఈవో మధు, వేదపండితులు రవిశంకర అవధాని బృందం, ఆర్.ఎస్. గాజులపల్లె సమీపంలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం నవగ్రహ దేవాలయాల నిర్మాణకర్త కనమర్లపూడి మస్తాన్ రావు, పాశం శ్రీనివాసులు, తిమ్మాపురంలో మాజీ ధర్మకర్త రామకృష్ణయ్య, అర్చకురాలు సుబ్బమ్మలు అన్నదానం, పానకం, వడపప్పు, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రవేట్ కార్పొరేట విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

**ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి**

**నిద్ర మత్తులో విద్యాశాఖ అధికారులు**

**సమరశీల పోరాటాలకు సిద్ధం**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 12**

గుర్తింపు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి. ఎమ్మిగనూరు పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు గఫూర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష ముఖ్య ఆహ్వానితుల హాజరై ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి పై భవిష్యత్తు ఉద్యమ కార్య చరణ గురించి మాట్లాడడం జరిగింది అనంతరం ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాజీ, శివ, వీరేష్, చరణ్, మోహన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ప్రత్యేక పూజలు

**ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు ఆర్డీవో సి.విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఉలిందకొండ, అవుకు ఎస్సైలు ప్రత్యేక పూజలు

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ..**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో..**

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉలిందకొండ ఎస్సై ధనుంజయ్, అవుకు ఎస్సై అశోక్ కుటుంబ సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు ఉలిందకొండ ఎస్సై ధనుంజయ్ మరియు అవుకు ఎస్సై అశోక్ కుటుంబ సభ్యులకు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహా వేడుకలకు హాజరైన టీడీపీ నేతలు





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 13**

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎన్.ఆర్.ఫంక్షన్ హాల్ లో మంగళవారం స్టార్ టుడే దినపత్రిక రిపోర్టర్ అబ్దుల్లా కుమారుడు ఇమ్రాన్ వివాహ రిషిప్షన్ ఫంక్షన్ కు టీడీపీ నాయకులు బందేనవాజ్ .దాదా సాహెబ్,కె.ఎండి.ఫరూక్,గట్టు రఫీక్,ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సప్ప,అడ్వకేట్ నూర్ మహమ్మద్ లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు..

# కిషోర్ బాలిక శిక్షణ కార్యక్రమాలు





**నందవరం పల్లె వెలుగు మే 12**

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోర్ బాలికల కు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు నందవరం మండలం కనకవీడు గ్రామం లో కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డిసిపియు సోషల్ వర్కర్ మాట్లాడుతూ బాల బాలికలు తమ అభిప్రాయాలు, అవసరాలు భావాలు మొదలైనటువంటివి వ్యక్తపరచడం అనేది వారి హక్కుగా భావించాలన్నారు. మరియు పిల్లల్లో ఉండే భావాలు గానీ ఇష్టాలు గాని అభిప్రాయాలు వంటివి తెలుసుకోవాలనుకున్నప్పుడు వాళ్ళకి ఒక వర్క్ ఇచ్చినప్పుడు ఆ వర్కు పట్ల అనేక విధాలుగా ఆలోచన చేయడం గానీ ఏ విధంగా ఆ సమస్యను పరిష్కరించుకోవాలి అనేది ఆలోచన అనేది మొదలు కావడానికి అవకాశం ఏర్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మరియు బాల బాలికలు ముఖ్యంగా ఆరోగ్యము ,భద్రతా, విద్య మొదలైనటివి వారి భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనవి తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా బాలలు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచినప్పుడే వారి యొక్క సవాలను కూడా ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుందని. ఐసిడిఎస్ సూపర్వైజర్ గుణశేఖర్ మాట్లాడుతూ ముఖ్యంగా కిషోర్ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, సమాజం పట్ల అవగాహన కలిగినప్పుడు వాళ్లు వ్యక్తిగత భావాలు ,అలవాట్లు అభిప్రాయాలు, మొదలైనవి పెంపొందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమలో శామునిష బేగం,వెంకటేశ్వరమ్మ, కోటేశ్వరమ్మ, హెల్పర్స్ బి. దస్తగిరమ్మ,.రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముజఫర్ నగర్‌లో మిన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు







**-అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా అన్నదానం, ప్రత్యేక పూజలు**

**-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.. దాతల సత్కారం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరం 32వ వార్డు పరిధిలోని ముజఫర్ నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం హనుమాన్ జయంతి వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ నేతృత్వంలో గురువారం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వైభవంగా పూజా కార్యక్రమాలు శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశ్వరూపాచారి గారు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం వేళ భజన భక్త బృందం ఆలపించిన కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అన్నదాన కార్యక్రమం - దాతల ఉదారత ఈ వేడుకల్లో భాగంగా వేముల గోత్రానికి చెందిన దాతలు సి.కృష్ణ - సి.పార్వతమ్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు (సి.భాస్కర్-ఉమ, మాధవి-మురళీకృష్ణ) అందించిన సహకారంతో ఘనంగా అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి రూ. 10,016 విరాళంగా అందజేసిన కృష్ణ కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. భక్తులకు పిలుపు: దాసరి మోహన్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ మాట్లాడుతూ..“గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో ప్రతి నెలా అమావాస్య పూజలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి మరియు ఆలయ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నాము. భవిష్యత్తులో కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకరించాలి.“ పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వడ్డె ఆంజనేయులు, వి.విజయ్ కుమార్, వి.నరసింహులు, టి.రామనాగి రెడ్డి, వడ్డె కృష్ణ, వడ్డె చంద్రలతో పాటు 32, 35వ వార్డుల భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మవారి శాల సమీపంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం పడమటి వీధిలో గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం , భూమా నాగిరెడ్డి పల్లెలోని అభయాంజనేయ స్వామి దేవాలయాలలో ఆంజనేయ స్వామి కి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ఆకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల కమిటీ వారు క్యూ లైన్ లో ఏర్పాటు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతాప రుద్ర ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి గ్రామంలో గల ప్రధాన రహదారుల గుండా కోలాటం నడుమ భక్తి శ్రద్ధలతో హనుమాన్ శోభాయయాత్ర ఘనంగా నిర్వహించారు..

# డబుల్ రిజిస్ట్రేషన్ మోసం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

స్థిరాస్తి విక్రయాల్లో మోసానికి పాల్పడి, ఒకే ప్లాటును ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేసిన కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధిస్తూ కర్నూలు కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. కేసు వివరాలు: 2016లో షేక్ మహమ్మద్ సలాం అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిన ప్లాటును, నిందితులు తిరిగి మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి మోసగించారు. దీనిపై బాధితుడు కోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల (ఎండార్స్‌మెంట్) మేరకు కర్నూలు టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ. 115/2016 కింద సెక్షన్లు 447, 323, 506, 420, 406 34 మరియు 156(3) ప్రకారం కేసు నమోదైంది. నిందితుల వివరాలు మరియు తీర్పు: ఈ కేసులో ముగ్గురిపై ఆరోపణలు ఉండగా, సుదీర్ఘ విచారణ అనంతరం గౌరవ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (ప్రొహిబిషన్ & ఎక్సైజ్) కోర్టు ఈ క్రింది విధంగా తీర్పు వెలువరించింది: శిక్ష పడిన నిందితుడు: పంచాయతీ రాజ్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న. రాముడు పై నేరం రుజువు కావడంతో, అతనికి రెండేళ్ల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇతర వివరాలు: ఈ కేసులో మొదటి నిందితుడు జి. నారాయణ విచారణ కాలంలో మరణించడంతో అతనిపై కేసును తొలగించారు. మూడవ నిందితుడు ఎస్. రామాంజనేయులు గౌడ్ పై మోసం రుజువు కానందున కోర్టు అతన్ని నిర్దోషిగా విడుదల చేస్తూ కేసు కొట్టివేసింది. ప్రజా ఆస్తుల విషయంలో మోసాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ తీర్పు ద్వారా మరోసారి స్పష్టమైంది.

# హనుమాన్ శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు









కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్న ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తూ, భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నంద్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న హనుమాన్ శోభాయాత్ర సాగుతున్న తీరును కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమైన జంక్షన్లలో ఏర్పాటు చేసిన సి సి టివి కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఊరేగింపును ఎప్పటికప్పుడు గమనిస్తూ గ్రౌండ్ లెవల్ అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు. నంద్యాల టౌన్ నందు శోభాయాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. వాహనదారులు పోలీసులకు సహకరించి పోలీసులు నిర్దేశించిన మార్గంలో వెళ్లడం జరిగిందన్నారు. జిల్లా అంతటా మత సామరస్యాన్ని కాపాడుతూ, ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు."ప్రజలు ప్రశాంత వాతావరణంలో హనుమాన్ శోభాయాత్రను జరుపుకున్నారని. ప్రతి అడుగులోనూ పోలీసు నిఘా ఉంటుంది. ప్రజల భద్రతే మా ప్రధమ ప్రాధాన్యత."అని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ అధికారులతో పాటు సివిల్ పోలీసులు ఏఆర్ (ఏ ఆర్) బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

# చంచల్‌గూడలో జైలు మ్యూజియం ప్రారంభం

**"జైలు అనుభవం"కు శ్రీకారం**

**జైలు వ్యవస్థ మార్పులను ప్రతిబింబించే మ్యూజియం**

**ప్రజల్లో చట్టాలపై అవగాహన లక్ష్యం**

**హైదరాబాద్, మే 12 పల్లె వెలుగు**



తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో తెలంగాణ ప్రిజన్స్ మ్యూజియంతో పాటు "ఫీల్ ది జైల్ ఎక్స్‌పీరియన్స్ – జైలు అనుభవం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. జైలు వ్యవస్థలో జరిగిన మార్పులు, సంస్కరణలను ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో ఈ ప్రత్యేక మ్యూజియంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్, తెలంగాణ ప్రిజన్స్ మ్యూజియం రాష్ట్ర కారాగార చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఒకప్పుడు జైళ్లు కేవలం శిక్షల కేంద్రాలుగా ఉండేవని, ఖైదీలు తీవ్ర శారీరక, మానసిక కష్టాలు అనుభవించేవారని గుర్తు చేశారు. కాలక్రమేణా జైలు వ్యవస్థ సంస్కరణలు, పునరావాసం, మానవ గౌరవానికి ప్రాధాన్యం ఇచ్చే దిశగా మారిందని తెలిపారు. మ్యూజియంలో పాత జైలు బ్యారక్కులు, సంకెళ్లు, గొలుసులు, ఉరి గల్లాలు, చారిత్రక వస్తువులు, ఆడియో–విజువల్ ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. గత శతాబ్దాల్లో ఖైదీల జీవితం ఎలా ఉండేదో ప్రజలకు అర్థమయ్యేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక జైళ్లు ఇప్పుడు సంస్కరణ కేంద్రాలుగా మారిన విధానాన్ని ఈ మ్యూజియం ప్రతిబింబిస్తోందని గవర్నర్ అన్నారు. తెలంగాణ కారాగార శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని గవర్నర్ అభినందించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఆమె బృందం కృషిని ప్రశంసించారు. జైలు వ్యవస్థపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఈ మ్యూజియం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "జైలు అనుభవం" కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు 12 గంటలు లేదా 24 గంటల పాటు జైలు జీవితం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనుభవించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. జైలు గది, ఖైదీల ఆహారం, క్రమశిక్షణ, నిత్యచర్యలను అనుభవించే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చట్టాల పట్ల గౌరవం, స్వేచ్ఛ విలువ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, గతంలో సంగారెడ్డిలో ఉన్న జైలు మ్యూజియం కూలిపోవడంతో మరింత ఆధునికంగా చంచల్‌గూడలో కొత్త మ్యూజియంను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఖైదీల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, జైలు పరిశ్రమలు, పునరావాస కార్యక్రమాలపై కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 1961 నుంచి 1968 వరకు ఖైదీలు చేసిన సేవలను కూడా మ్యూజియంలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఓపెన్ ఎయిర్ జైలు విధానంలో ఖైదీలు దేశ నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆహారం, క్రమశిక్షణ, నిత్యచర్యలను అనుభవించే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చట్టాల పట్ల గౌరవం, స్వేచ్ఛ విలువ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, గతంలో సంగారెడ్డిలో ఉన్న జైలు మ్యూజియం కూలిపోవడంతో మరింత ఆధునికంగా చంచల్‌గూడలో కొత్త మ్యూజియంను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆధునిక జైళ్లు ఇప్పుడు సంస్కరణ కేంద్రాలుగా మారిన విధానాన్ని ఈ మ్యూజియం ప్రతిబింబిస్తోందని గవర్నర్ అన్నారు. తెలంగాణ కారాగార శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని గవర్నర్ అభినందించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఆమె బృందం కృషిని ప్రశంసించారు. జైలు వ్యవస్థపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఈ మ్యూజియం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "జైలు అనుభవం" కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు గంటల పాటు జైలు జీవితంఖైదీల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, జైలు పరిశ్రమలు, పునరావాస కార్యక్రమాలపై కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆహారం, క్రమశిక్షణ, నిత్యచర్యలను అనుభవించే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చట్టాల పట్ల గౌరవం, స్వేచ్ఛ విలువ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, గతంలో సంగారెడ్డిలో ఉన్న జైలు మ్యూజియం కూలిపోవడంతో మరింత ఆధునికంగా చంచల్‌గూడలో కొత్త మ్యూజియంను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఖైదీల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, జైలు పరిశ్రమలు, పునరావాస కార్యక్రమాలపై కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వరకు ఖైదీలు చేసిన సేవలను కూడా మ్యూజియంలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఓపెన్ ఎయిర్ జైలు విధానంలో ఖైదీలు దేశ నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వరకు ఖైదీలు చేసిన సేవలను కూడా మ్యూజియంలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఓపెన్ ఎయిర్ జైలు విధానంలో ఖైదీలు దేశ నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఈ సందర్భంగా తెలంగాణ జైలు అనుభవం కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారు. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా స్లాట్లు బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ గోడల వీర హనుమంతరాయ స్వామి ఆలయంలో విశేష పూజలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



వైశాఖ మాస బహుళ దశమిని పురస్కరించుకుని మండల పరిధిలోని కల్లూరు మండలం వెలసిన శ్రీ గోడల వీర హనుమంతరాయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు: దామోదర్ ఆయిల్ మిల్ అధినేత సంగీరెడ్డి మహేశ్వర్ రెడ్డి దంపతులు, వారి కుమారుడు సంగీరెడ్డి రాజేశ్వర్ రెడ్డి దంపతులు స్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల తాకిడి – ఆకుపూజలు: ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి 'ఆకుపూజలు' నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం హనుమాన్ నామస్మరణతో మారుమోగింది. మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమాలతో స్వామివారి సన్నిధి కిక్కిరిసిపోయింది. ప్రసాద వితరణ: వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దామోదర్ ఆయిల్ మిల్ యాజమాన్యం వారు ఉదయం నుండి అల్పాహారం మరియు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలు అందించారు. ముగిసిన వేడుకలు: రాత్రి 7:30 గంటలకు స్వామివారికి నిర్వహించిన మహామంగళ హారతితో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముక్క తినడం కష్టమే –ఆకాశాన్నంటిన చికెన్ ధరలు



**అమరావతి : మే 12 పల్లె వెలుగు**

'కోడిని అలా ఎదురుగా తాడుకు కట్టి ఒక్కో ముద్ద ఇలా లొట్టలేసుకొని తింటుంటే– అని అహ నా పెళ్ళంట సినిమాలో కోటా శ్రీనివాసరావు చెప్పినట్లుగా ఇప్పుడు కోడి మాంసం అందనంత ఎత్తులో రేటు పలుకుతోంది..! మటన్ కు ఏమాత్రం తగ్గకుండా కోడి మాంసం ధర పోటీ పడుతోంది..! మటన్ తో పోలిస్తే నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ ను తింటారు. డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఎందుకంటే.. ధరలు అందుబాటులో ఉంటాయన్న కారణంతో సామాన్యులు ఎక్కువగా చికెన్ ను కొంటుంటారు. అయితే.. ప్రస్తుత కాలంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఎండలు.. పెళ్లిళ్ల సీజన్.. సరఫరా తగ్గుదల.. వెరసి చికెన్ ధరలు కొండెక్కాయి. వారం రోజుల నుంచి పరిశీలిస్తే చికెన్ (కోడి మాంసం) ధరలు అమాంతం 80 రూపాయల వరకు పెరిగింది. గతవారం కేజీ చికెన్ రూ.260 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ.360 పలుకుతోంది. తాజా చికెన్ రేట్ల ప్రకారం.. ఫామ్ రేట్ లైవ్ బర్డ్ (కోడి కిలో) 170 నుంచి 180 ఉంది. డ్రెస్సెడ్ చికెన్ రూ.320 –330 వరకు అమ్ముతున్నారు. స్కిన్ లెస్ రూ.350 నుంచి రూ.360 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ.72 నుంచి 75 వరకు విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు భారీగా పెరగడంతో మాంసం ప్రియులు కోడి మాంసం కొనాలంటే జంకుతున్నారు. ప్రస్తుతం ధరలు మరింత పెరగడంతోపాటు జూన్ నెలాఖరు వరకు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు. వేసవి తీవ్రత కారణంగా ఉ. కోళ్ల మరణాలు పెరగడం, ఫారాల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల మార్కెట్‌లో సరఫరా తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు పెళ్లిళ్లు, ఫంక్షన్లు, హోటళ్ల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని చెబుతున్నారు. మటన్ రేట్లు సైతం భారీగా పెరిగాయి.. మార్కెట్లలో కేజీ మటన్ 1100లకి పెరగగా.. బోన్ లెస్ మటన్ రూ.1300 ల వరకు చేరింది. అయితే.. మార్కెట్‌లలో మటన్, చికెన్ రేట్లు ప్రాంతానికోలా మారుతున్నప్పటికీ.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నారు.

# ఎఇ, ఎఇఇ పోస్టులను భర్తీ చేయాలి

**పదవి విరమణ 62 ఏళ్లకు పెంచొద్దు : డివైఎఫ్ఐ**




**అమరావతి బ్యూరో : మే 12 పల్లె వెలుగు**

విద్యుత్ శాఖతో సహ వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎఇ, ఎఇఇ పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై రాము, జి రామన్న మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఇంజినీరింగ్ కోర్సులు చేసి ఉద్యోగాల కోసం ఏళ్లతరబడి శిక్షణ తీసుకుంటూ ఎదురు చూస్తున్నారన్నారు. ఎఇ, ఎఇఇ పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఐదేళ్ల నుండి ఏఇ, ఏఇఇ పోస్టులు భర్తీ చెయ్యకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1500కు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మరో 3782 మంది ఉద్యోగులు పదవి విరమణ పొందనున్నారని తెలిపారు. విద్యుత్ సంస్థల్లో పదవి విరమణ వయస్సు 62కు పెంచొద్దని, దీనివల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ లో వస్తున్న నోటిఫికేషన్ లో విద్యుత్ శాఖలో 1500 ఏఈ, ఏఈఈ పోస్టులు రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖలో ఇంజనీరింగ్ పోస్టులు 600 పైగా ఖాళీలు ఉంటే జాబ్ క్యాలెండర్ లో మాత్రం కేవలం 132, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్లో 1000 పైన ఖాళీలకు 328 పోస్టులు, వాటర్ రిసోర్సెస్ శాఖలో 1200 ఖాళీలకు 224 పోస్టులు, మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ శాఖలో 550 పైగా ఖాళీలకు 21 పోస్టులు, ఇండస్ట్రీస్, కామర్స్ శాఖ 143 ఏఈ పోస్టులు చూపించడం నిరుద్యోగులను నయవంచన చేయడమేనన్నారు. విద్యుత్ సంస్థల్లో ఉన్న 34, 582 మంది శాశ్వత ఉద్యోగాల్లో రానున్న నాలుగేళ్లల్లో 80శాతం మంది పదవి విరమణ పొందుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఎఇ, ఎఇఇ పోస్టులు రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏటా ఇంజనీరింగ్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసి లక్షలాది మంది నిరుద్యోగులు బయటకు వస్తున్నారని తెలిపారు. ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయాలని లేదంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# అగ్నిమాపక శాఖలో దశల వారీ 1,275 పోస్టుల భర్తీ -మంత్రి అనిత




**అమరావతి బ్యూరో : మే 12 పల్లె వెలుగు**

అగ్నిమాపక శాఖలో ఉన్న సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన 1,275 పోస్టులను దశలవారీగా భర్తీ చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జాబ్ క్యాలెండర్‌లో పేర్కొన్న 305 పోస్టుల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర అగ్నిమాపక శాఖ పనితీరుపై హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫైర్ స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించిన మంత్రి, కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమల భాగస్వామ్యంతో ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పరిశ్రమల సహకారంతో అగ్నిమాపక అవుట్‌పోస్టులు ఏర్పాటు చేయడం, ఫైర్ టెండర్ల వినియోగంపై ఆడిట్ నిర్వహించడం, పారిశ్రామిక వాడల్లో సమిష్టి అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు అంశాలను పరిశీలించాలని సూచించారు. పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరి చేయడంతో పాటు, వారి పనితీరుపై ర్యాండమ్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. లైసెన్స్ పొడిగింపులకు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సింగపూర్, స్విట్జర్లాండ్ దేశాల్లో విపత్తు నిర్వహణ విధానాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో అమలు చేయగల అంశాలపై నివేదిక సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

# అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల ఏర్పాటు: ఎస్పీ కె నరసింహ

**రహదారులపై 24 గంటలు క్షుణ్ణంగా తనిఖీలు.**

**మే 12 పల్లె వెలుగు**



